జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

బుధవారం | 24 | సెప్టెంబర్ | 2025 • పేజీలు : 5



## ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కలెక్టరేట్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దంపతులు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మూడవ రోజు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో వైద్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్

మిగతా 2 లో...



# విలీన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 6వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైయిన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 6వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు కోటి 46 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగర కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలలో ఇండ్ల నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని, దీనికి అనుగుణంగా కొత్త రోడ్లు,డ్రైయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో

మిగతా 2 లో...



## పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నిర్దేశిత లక్ష్యం మేరకు ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలు వంద శాతం పూర్తి చేయాలి
- డిసెంబర్ చివరి నాటికి ఎఫ్.ఎల్.ఎన్. లో గణనీయమైన మార్పు సాధించాలి
- కంప్యూటర్ల మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలి
- విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



## బాణసంచా దుకాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఖమ్మం కమిషనరేట్ పరిధిలో బాణసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 01 తేది సాయంత్రం లోపు ఆయా డివిజన్ పరిధిలోని ఏసీపీ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాల్లో సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని,అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు.దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో

మిగతా 2 లో...

## నకిలీ పట్టా పాసు బుక్ తయారీ ముఠా అరెస్ట్..

- రిమాండ్ కు తరలింపు..
- 15 కోట్ల వరకు వసూళ్లు చేసినట్టు ఆరోపణ..
- 10 నకిలీ పట్టా పాసు బుక్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు.



**పాలేరు ఆర్సి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** పట్టా పాసు బుక్ చేయిస్తామని మాయమాటలు చెప్పి అమాయక రైతుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసిన ఓ ముఠా పై కేసు నమోదు చేసిన ఘటన మండలంలో జరిగింది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన కళ్ళెం జీవన్ రెడ్డి వివిధ జిల్లాలకు చెందిన నలుగురు వ్యక్తులతో కలిసి పట్టా పాసు బుక్స్ చేస్తామంటూ రైతుల దగ్గర నుంచి ఒక ఎకరానికి 5 లక్షల వరకు వసూలు చేస్తూ నకిలీ పట్టా పాసు బుక్స్ ఇస్తున్నారు.. ఈ క్రమంలోనే దొంగ పాస్ బుక్ తయారు చేసిన పట్టా పాసు బుక్ లోని సర్వే నంబర్ వెతకగా భూభారతిలో చూపించకపోవడంతో అసలు విషయం బయటకు పొక్కింది. జక్కేపల్లి గ్రామానికి చెందిన రైతు కు కూడా పట్టా పాసు బుక్ చేయిస్తామని

మిగతా 2 లో...

## విలీన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి



(మొదటి పేజీ తరువాయి... )

రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు.నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా భూమి లెవెలింగ్ చేయాలని, లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటిలో ఇంకుడుగుంతల నిర్మాణం చేసుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి, వేసవి కాలంలో మనకు ఉపయోగపడతాయని అన్నారు. మన ఇంటి దగ్గర ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. నగరంలో జరిగే నూతన నిర్మాణాలను ప్రారంభ దశలోనే సక్రమంగా ఉన్నాయో లేవో టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించాలని, రోడ్లను ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ జరిగే నిర్మాణాలకు ప్రారంభ దశలోనే అడ్డుకట్ట వేయాలని మంత్రి ఆదేశించారు.అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నగరంలో ప్రజల ప్రయాణానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, ప్రజలకు భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అపార్ట్మెంట్ల నిర్మాణసమయంలో తప్పనిసరిగా వాన నీటినీ ఒడిసి పట్టుకునే విధంగా సంపు, ట్యాంక్ లు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి... )

వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ, నగర పాలక శాఖ,అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తుతో పాటు ఏ ఇ –5 ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్ , చలానా రిసీప్ట్, ఆధార్ కార్డ్, ఫోటో జతపరచి ఏసీపీ కార్యాలయంలో అందజేయాలి. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా,తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నకిలీ పట్టా పాసు బుక్ తయారీ ముఠా అరెస్ట్..

(మొదటి పేజీ తరువాయి... )



చెప్పి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నారు. . ఎన్నిసార్లు అడిగినా మాట దాటవేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేయడంతో స్థానికులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పిర్యాదు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో సదరు ముఠాను అదుపులోకి తీసుకున్నారు..వారి నుండి 10 నకిలీ పట్టా పాసు బుక్స్,రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పట్టా పాసు బుక్స్ ముఠాను విచారించిన అనంతరం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.. నిందితుల వివరాలు..1. కొత్త జీవన్ రెడ్డి, 53 సం.లు, జక్కేపల్లి గ్రామము కూసుమంచి మండలం. 2 .కొండూరి కార్తీక్ 36సం, గార్ల బయ్యారం, మహబూబాద్ జిల్లా ప్రస్తుతం సాయిగణేష్ నగర్, ఖమ్మం 3.పారిపత్తి సాయి కుశాల్, :28 సం.ల, టిచర్స్ కాలనీ, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4, జక్కపల్లి వరప్రసాద్ 39 సం. ఇందిరా నగర్ కాలనీ, లక్ష్మీదేవిపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 5.నందమూరి లక్ష్మన్ రావు:43 సం. బొక్కలగడ్డ, మంచికంటి నగర్, ఖమ్మం, ప్రస్తుతం మసీద్ ఏరియా, AK ప్రింటింగ్స్, సారాపాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐదుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యా శాఖపై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించి ఎఫ్.ఎల్. ఎన్., ఆధార్, అపార్ అప్డేషన్, ఎఫ్.ఆర్.ఎస్., భవిత సెంటర్, మధ్యాహ్న భోజనం, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు. ఎఫ్.ఆర్.ఎస్.అమలులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. మన జిల్లాలో 90 శాతం ఎఫ్.ఆర్.ఎస్.హాజరు నమోదు జరిగేలా కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్. అమలులో జాబితాలో క్రింది నుంచి ఉన్న పది కాంప్లెక్స్ సి.ఆర్.పి. లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రాథమిక విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించేందుకు చేపట్టిన ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు పరిశీలించాలని అన్నారు. దసరా తర్వాత ప్రతి వారం డి.ఈ.ఓ. ఆధ్వర్యంలో 4,సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్, ఎం.ఈ.ఓ ల ఆధ్వర్యంలో 6, కాంప్లెక్స్ హెచ్.ఎం. పరిధిలో 5 పాఠశాల లను సందర్శించి ఎఫ్.ఎల్.ఎన్. అమలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సమగ్రమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ డిసెంబర్ చివరి నాటికి ఖమ్మం జిల్లా విద్యార్థుల ఎఫ్.ఎల్.ఎన్. మరింత మెరుగయ్యేలా చూడాలని అన్నారు.ప్రతి అధికారి ముందస్తు షెడ్యూల్ నిర్దేశించుకొని ఎఫ్.ఎల్.ఎన్.తనిఖీలు చేపట్టాలని అన్నారు.ప్రస్తుతం ఎఫ్.ఎల్.ఎన్.తనిఖీలలో జాబితాలో క్రింద నుంచి ఉన్న ఐదు మండలాలు వచ్చే సమావేశం నాటికి ఇంప్రూవ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నెల రోజుల లోపు 100 శాతం తప్పనిసరిగా ఆధార్ కార్డు, అపార్, కుల ధృవీకరణ పత్రం, బర్త్ సర్టిఫికెట్ ఉండాలని,దీనికి అనుగుణంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, మండలాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.3 నుంచి 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నేర్పే అంశాలు జీవితాంతం చాలా ఉపయోగపడతాయని చాలా స్టడీస్ చెప్తున్నాయని అన్నారు.ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో 28 అంగన్వాడీ కేంద్రాలను ప్రి ప్రైమరీ విద్య వ్యవస్థ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని, దసరా సెలవులో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేసిన తర్వాత పండుగ వాతావరణంలో ప్రీ ప్రైమరీ విద్యాసంస్థలను ప్రారంభోత్సవం చేయాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో నియమించే ఆయాల ఎంపిక పారదర్శకంగా జరగాలని అన్నారు.వర్క్ అడ్జస్ట్ మెంట్ ప్రకారం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయులు సంబంధిత పాఠశాలలలో తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మరమ్మత్తుకు గురైన కంప్యూటర్ లను బాగు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.పీఎం పోషన్ మధ్యాహ్న భోజనం పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు.జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్న భోజనం పరిశీలించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 4 హౌస్ గా విభజించి వారి మధ్య క్రీడల్లో మంచి ఆరోగ్యకరమైన పోటీ ఉండేలా చూడాలని అన్నారు.పాఠశాలలకు చేరిన రెండవ జత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ వివరాలు ఆన్లైన్ లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి నాటికి వంద శాతం డైట్ భవనం నిర్మాణ పూర్తి చేయాలని అన్నారు. 20 భవిత సెంటర్ లలో చేపట్టిన మరమ్మత్తు పనులు అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని, ఈ పనులను మండల విద్యాశాఖ అధికారులు దగ్గర ఉండి పనులు చేయించాలని అన్నారు. దసరా సెలవుల తర్వాత ప్రతి ఒక్కరు పిల్లలు చదువు పేరిట 30 రోజుల పాటు ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టాలని, 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ స్కిల్ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ,ఎంఈఓలు,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, మండల నోడల్ అధికారులు, సి.ఆర్. పి.లు, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట ఆంజనేయస్వామి నూతన కమిటీ ఎన్నిక



**సత్తుపల్లి సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** పట్టణ శివారులోని మెట్ట ఆంజనేయస్వామి ఆలయ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాధు శివ,ప్రధాన కార్యదర్శిగా మల్లూరు అంకమ్మరాజు,కోశాధికారిగా గోగినేని వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడుగా చీఫ్ సురేష్, జాయింట్ సెక్రటరీగా అల్లాడి రాము, ఉపకోశాధికారిగా ముద్దు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా కాసిన శ్రీను ను ఎన్నుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రమాణ స్వీకారం చేపించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా మాధురి మధు,మదపాటి రవీందర్ రెడ్డి,కాలినేని కాంతారావు జగ్గవరపు చెన్నారెడ్డి,దేశ రెడ్డి కేశవరెడ్డి,గౌరవ సలహాదారులు ఉడతలేని అప్పారావు, చల్లగుండ్ల నరసింహారావు,సభ్యులుగా కాసిని చెన్నయ్య, చిట్టియ, పురోహితులు,భక్తులు ఉన్నారు.

## ఆపరేషన్ సింధూర్ పై వ్యాసరచన పోటీలు



**సత్తుపల్లి సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** పట్టణంలోని అన్ని పాఠశాలలో బిజెపి ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ పై డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు,అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా మెగా బ్లడ్ క్యాంప్, స్వచ్ఛభారత్,మొక్కలు నాటే కార్యక్రమాలతో పాటు ఆపరేషన్ సింధూర్ పై డ్రాయింగ్,వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, దేశభక్తి భావన పెంపొందించుటకే ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు కౌన్సిలేషన్ ప్రైసెస్ కూడా అందించినామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్,మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి పాలనాగ సురేందర్రెడ్డి, కార్తీక్ యాదవ్, మెరుగు శేషగిరిరావు పాల్గొన్నారు.

## ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ





(మొదటి పేజీ తరువాయి... )

పి.శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలలో కలెక్టర్ సతీమణితో కలిసి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆట,పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ,పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం విద్యార్థినులు,వైద్య శాఖ ఉద్యోగినులు,సిబ్బంది, అందరూ పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట,పాటలతో సందడి చేసారు.

# యస్.బి.ఐ.టి. లో ముగిసిన 5 రోజుల సర్వీస్ నౌ వర్క్ షాప్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రముఖ బహుళజాతి సాఫ్ట్ వేర్ సంస్థ సర్వీస్ నౌ సర్టిఫికేషన్ 5 రోజుల శిక్షణా తరగతులు మంగళవారం తో ముగిసాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. పారిశ్రామిక అనుభవం కలిగిన నిపుణులు ఎం. నోవా పర్యవేక్షణలో గత ఐదు రోజులుగా నిర్వహించబడిన సర్వీస్ నౌ వర్క్ షాప్ విద్యార్థులకు సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్, అప్లికేషన్ డెవలప్మెంట్లపై తమ నైపుణ్యాలను పెంచుకోవటానికి ఎంతో ఉపయోగపడిందని ముగింపు కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. తమ కళాశాలలో ఎంపిక చేయబడిన చివరి సంవత్సర కంప్యూటర్ సైన్స్ విద్యార్థులనుద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సర్టిఫైడ్ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్, సర్టిఫైడ్ అప్లికేషన్ డెవలపర్ వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతున్న సర్వీస్ నౌ సర్టిఫికేషన్ ద్వారా వివిధ బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు పొందగలరని, విద్యార్థులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. లాజిక్ వైల్ సంస్థ వారి సహకారంతో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. వాల్ మార్ట్, అమెజాన్ తో పాటు వివిధ ఫార్చ్యూన్ 500 కంపెనీలు క్లేంట్ గా కలిగిన సర్వీస్ నౌ, తమ కళాశాలను గుర్తించి, తమ విద్యార్థులకు సర్టిఫికేషన్ కు అవకాశం కల్పించిందని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణ ద్వారా సర్టిఫికేట్ సాధించిన విద్యార్థులకు బహుళజాతి కంపెనీలైన హెచ్.సి.ఎల్., టి.సి.ఎస్. వంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందుతారని తెలిపారు. తదనంతర కార్యక్రమంలో ట్రైనర్ ఎం. నోవా ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ ఎం. నోవా, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావును కలిసిన వాసవి జర్నలిస్ట్ ఫోరమ్ ప్రతినిధులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలంగాణ బిజెపి రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన దేవకి వాసుదేవరావును వాసవి జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా నాయకులు ఈరోజు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ, తెలంగాణలో బిజెపి ఒక బలమైన శక్తిగా అభివృద్ధి చెందుతోంది. రాబోయే రోజుల్లో పార్టీ ప్రజల ఆశీస్సులతో అధికారాన్ని చేపడుతుంది. నాకు అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణ, పారదర్శకతతో నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను, అని పేర్కొన్నారు. రాజకీయ పార్టీ నిధుల వినియోగంలో పారదర్శకత అత్యంత ముఖ్యం. కార్యకర్తల శ్రమ, ప్రజల సహకారం సమర్థవంతంగా వినియోగించబడేలా నేను కట్టుబడి పని చేస్తాను. ప్రతి కార్యకర్తకు గౌరవం లభించేలా, పార్టీ క్రమశిక్షణ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేస్తాను. దేవకి వాసుదేవరావు తన సమీక్షలో, ప్రజలతో అనుసంధానం బిజెపి బలానికి మూలం. పార్టీకి తోడ్పాటు అందించే ప్రతి ఒక్కరు మన బలమైన స్తంభాలు. మీడియా కూడా ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో ఒక శక్తివంతమైన వేదిక. జర్నలిస్టుల సమర్థ సహకారం ఉండటం మాకు ఆనందంగా ఉంది అని జర్నలిస్ట్ ఫోరమ్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొదుమూరి భద్రయ్య, టి. సంతోష్ చక్రవర్తి, నూకల రామచంద్ర మూర్తి, వందనపు సామ్రాట్, వందనపు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ తల్లి ఆలయంలో గాయత్రీ దేవిగా అమ్మవారు



**తల్లాడ, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవరాత్రులులో రెండవ రోజు అమ్మవారు గాయత్రీ దేవిగా అవతారంతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కోట మైసమ్మ తల్లి ఆలయ చైర్మన్ లగడపాటి నెహ్రూ భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ప్రతి ఏడాది ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరగటం ఆనవాయితీ. అందులో భాగంగా భక్తులు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరిస్తున్నారు.

## గాయత్రీ దేవి అలంకరణలో ప్రత్యేక కుంకుమ పూజలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక జమ్మిబండ పై వేంచేసి వున్న శ్రీదేవి అమ్మవారు నవరాత్రులలో 2వ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో ప్రత్యేక కలశ కుంకుమ పూజలు అందుకుంటున్నారు. ఈ సందర్భములో ప్రతి సంవత్సరం వలె జమ్మిబండపై గోపూజలు నిర్వహిందమైనది. ఈ సందర్భంగా అనేకమంది మహిళాభక్తులు పాల్గోని, గోపూజలు, శ్రీ గాయత్రీ దేవి అమ్మవారికి కుంకుమార్చనలు చేసుకొని, శ్రీదేవి అమ్మవారి కృపకు పాత్రులైనారు. ఈనాటి కార్యక్రమం లో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కొత్తూరి జగన్ మోహనరావు, దేవస్థానం గుట్ట భక్త బృందం అధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహ రావు, కార్యదరి పసుమర్తి లోహిత్, దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీమతి తూములూరి శివ కుమారి, మహిళ కమిటీ సభ్యులు యంసాని మాధవి, కొత్తా సునీత, ఇమ్మడిశెట్టి శేషారత్నం, నాళ్ళ పద్మావతి, రంగా రేణుక, పసుమర్తి సరోజ, బండారు సంధ్యారాణి, మైనేని భారతమ్మగారు, పువ్వుల మాధవి, గోటు శ్రీదేవి, జులావతి తదితర భక్తులు పాల్గోన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే సీజ్

- ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఎస్సై వెంకటకృష్ణ..



**తల్లాడ, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్):** ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ సూచించారు. మంగళవారం తల్లాడలో ఆటో డ్రైవర్లకు ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ఆటోలలో కూలీలను అధికంగా ఎక్కించుకొని నడపవద్దని, నిబంధనల మేరకే ప్రయాణికులను ఎక్కించాలని వెల్లడించారు. ఇటీవల ప్రమాదాలు జరిగినప్పుడు సమాచారం ఇవ్వకుండా కొందరు భయపడుతున్నారని, అలా కాకుండా స్టేషన్ కు సమాచారం ఇవ్వచ్చునని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జరిగినది వివరిస్తే ఎటువంటి తప్పు లేదని, భయపడవద్దని సూచించారు. ఆటో డ్రైవర్లు తప్పకుండా అన్ని పత్రాలు కలిగి ఉండాలని వెల్లడించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై వెంకటేష్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## కేజీకేఎస్ జిల్లా కార్యదర్శిగా కొండం కరుణాకర్




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంలోని గోళ్ళపాడు గ్రామానికి చెందిన కొండం కరుణాకర్ తెలంగాణ కల్లగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఖమ్మం రూరల్ వరంగల్ క్రాస్ రోడ్ లో ని మంచి కంటి భవన్లో సోమవారం జరిగిన జిల్లా మహాసభలో కొండం కరుణాకర్ ను జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరుణాకర్ మాట్లాడుతూ...కల్లుగీత కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తారని తెలిపారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కరుణాకర్ ను కేజీకేఎస్ నాయకులు, గీత కార్మిక సొసైటీ సభ్యులు, మిత్రులు, బంధువులు అభినందించారు.

## నేడు రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఈ రోజు 24వ తేదీన అనగా బుధవారం ఉదయం 11.30గంటలకు ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఆయా ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు, ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకొని రాగలరని. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాల్సిందిగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి పత్రికా ప్రకటన చేశారు.

## గుండెపోటుతో అంగన్వాడీ టీచర్ మృతి



**వేంసూరు 23(ప్రజాజ్యోతి ):** వేంసూరులో అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తున్న కిన్నెర విజయలక్ష్మిగుండపోటుతో మృతి చెందారు ఉదయం ఆమెకు గుండెల్లో నొప్పి రాగ కుటుంబసభ్యులు ఖమ్మం హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు.

## సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు మాతృమూర్తి మృతి

- నివాళులు అర్పించిన కాంగ్రెస్, సిపిఎం, బిఆర్ఎస్, టీడీపీ పార్టీల నాయకులు



**బోనకల్, సెప్టెంబర్23, (ప్రజాజ్యోతి) :** బోనకల్ గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు మాతృమూర్తి తెల్లాకుల వెంకట నరసమ్మ (83)గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు, వెంకట్ నర్సమ్మ భౌతికయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, కాంగ్రెస్ నాయకులు పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, సిపిఎం పార్టీ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు మడుపల్లి గోపాలరావు, బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులు, బోనకల్ మాజీ సహకార సంఘం అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావులు వెంకట్ నర్సమ్మకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో బంధం శ్రీనివాసరావు, గుగులోతు పంతు, జోనెబోయిన గురవయ్య, కొమ్మినేని పిచ్చయ్య, తెలుగుదేశం నాయకులు నందమూరి సత్యనారాయణ, పలువురు సిపిఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## మహిళా సాధికారతపై అవగాహన సదస్సు

- ప్రజాస్వామ్య పాలనలో యువకులు భాగస్వామ్యం కావాలి




**బోనకల్, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి):** లక్ష్మీపురం పంచాయతీలో యువ నాయకుల శిక్షణ కార్యక్రమం డాన్ బోస్కో సేవా కేంద్ర స్వచ్ఛంద సంస్థ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం,గోవిందాపురం నుంచి 30 మంది యువకులు పాల్గొన్నారు,సౌజన్య రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు,ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ యువకులు నాయకులు గా సమాజంలో పరిపాలనలో భాగస్వామ్యం అవడం ద్వారా వారి యొక్క సాధికారతకు దోహద పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోస్కో సేవా కేంద్ర రీజనల్ కోఆర్డినేటర్ సోదా బత్తిన అంబేద్కర్ మాట్లాడుతూ గ్రామంలో మహిళ అన్ని విధాలుగా పురుషులతో సమానంగా పోటీపడే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు అంతేకాకుండా పురుషులతో సమానంగా మహిళలు కూడా వారి యొక్క రాజకీయ ఎదుగుదలకు దోహదపడాలని అదే విధంగా, ఎన్నికైన మహిళ పరిపాలనలో కూడా ముందుకు వస్తూ సమాజాన్ని మార్పు తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లింగ సమానత్వం లింగ సున్నితత్వం పై మహిళలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యుత సమాజంలో మహిళ యొక్క భాగస్వామ్యం కుటుంబం నుంచి సమాజంలో ఏ విధంగా వస్తుందో వివరించారు,అంతేకాకుండా పంచాయతీరాజ్ వ్యవస్థలు మహిళా రిజర్వేషన్ గురించి ఈ శిక్షణలో తెలియజేశారు.ఎఫెక్ట్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ కరుణ మహిళలను ఉద్దేశించి వివిధ రకాల మహిళా పాటలు పాడుతూ విచ్చేసిన మహిళా నాయకులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో కుమారి శిరీష తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాన్ బోస్కో సేవా కేంద్ర గ్రామస్తులు పాల్గొని ఒకరోజుశిక్షణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు.

## 42వ డివిజన్లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మ ల నాగేశ్వరరావు చొరవతో మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 42 డివిజన్లోని లబ్ధిదారులకు స్థానిక కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి నేరు గా చెక్కులను ఇంటి ఇంటికి వెళ్ళి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జీపీఓ శైలజ, డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా,కాంగ్రెస్ పార్టీ నాయకులు సమద్ , సాదిక్,కుమ్మరి నరేష్,గౌస్,రెహమాన్,రాంబాబు, రమేష్,షోకత్,సురేష్, రషీద్, నసీమ,విజయలక్ష్మి ,పర్వీన్, రమాదేవి,అమల, మౌనిక, సమీనా,తదితరులు పాల్గొన్నారు.

## వెంకట నరసమ్మ మృత దేహానికి బీపీ నాయక్ ఘన నివాళి

**బోనకల్, సెప్టెంబరు 23, (ప్రజా జ్యోతి):** బోనకల్ గ్రామానికి చెందిన తెల్లాకుల వెంకటనరసమ్మ (83) మృతి ఎంతో బాధాకరమైన విషయమని ఆమె భౌతిక కాయాన్ని బీపీ నాయక్ సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని, వారి కుమారులు సీపీఎం పార్టీ మండల నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు కుటుంబాన్ని ఓదార్చరు,వెంకట నరసమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు ఈ దుఃఖ సమయంలో శ్రీనివాసరావుకి వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు ఓదార్పును,బలాన్ని ప్రసాదించాలని కోరుతూన్నట్లు తెలిపారు.గుగులోతు వేణు, బానోత్ జ్వాల తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బయో మైనింగ్ పనులు పరిశీలన





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డ్ను ఆర్ డి ఎం ఏ వరంగల్ సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా జరుగుతున్న బయో మైనింగ్ పనులను పరిశీలించి,ఇప్పటివరకు జరిగిన పురోగతిని సమీక్షించారు. మిగిలిన పనులపై కూడా సమీక్ష జరిపారు.బయో మైనింగ్ ద్వారా డంపింగ్ యార్డ్లో గుట్టలుగా పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించడం,పర్యావరణానికి హాని కలగకుండా సురక్షితంగా చెత్తను నిర్వహించడం ప్రధాన ఉద్దేశ్యం అని ఆర్ డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధికారులు,కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులతో చర్చించి పనులను వేగవంతం చేసి,నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ తరపున డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,ఎ ఇ లింక్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాంస్కృతి శాఖ మంత్రి కలిసిన జిల్లా కళాకారులు సమైక్య అధ్యక్షుడు ముల్లంగి గాబ్రియేలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు ముల్లంగి గాబ్రియేలు జిల్లాలో వృద్ధ కళాకారులు కొత్త పెన్షన్లు మంజూరు చేయించాలని పెన్షన్ వచ్చే వృద్ధ కళాకారులకు ప్రతినెల ఒకటో తారీఖున పెన్షన్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అలాగే కళాకారులకు రాష్ట్రంలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని జిల్లాలో అనేక ప్రాంతంలో వృద్ధ కళాకారులకు హెల్త్ కార్డులు ఇప్పించాలని ముల్లంగి గాబ్రియేలు కోరారు దీనికి వెంటనే స్పందించి మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ఈ సమస్యలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటావని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కళాకారులు సమైక్య అధ్యక్షుడు నల్లూరు రామచంద్రరావు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు పలు జిల్లాల వృద్ధ కళాకారులు పాల్గొన్నారు.

## పబ్లిసిటీ అసిస్టెంట్ వీడియో కెమెరామెన్ గా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచే యుటకు దరఖాస్తులు ఆహ్వానం

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఖమ్మం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్) గా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు అర్హత గల అభ్యర్థులు ఈ నెల 25 గురువారం సాయంత్రం 5.00 గంటల లోగా దరఖాస్తులు సమర్పించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,ఏపీ,తెలంగాణ స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా జారీ చేసిన సినీ ఫోటోగ్రఫీ అర్హత ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.ఆసక్తి,అర్హత గల అభ్యర్థులు ఖమ్మం,జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఈ నెల 25 గురువారం సాయంత్రం 5.00 గంటల లోగా విద్యార్హతల జిరాక్స్ కాపీలు జత చేసి తమ దరఖాస్తును సమర్పించాలని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు 27 వేల 130 రూపాయలు వేతనం చెల్లించబడుతుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు:మధిర రూరల్ సీఐ మధు




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం, మధిర రూరల్, బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాం తాల్లో వైరా నది నుండి కట్టలేరు నుండి ఇతర నదుల నుండి ఇసుకను అక్రమ రవాణా చేపడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు సంబంధిత ట్రాక్టర్లను సీజ్ చేయటం జరుగుతుందని మధిర రూరల్ సీఐ డి. మధు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రూరల్ సిఐ కార్యాలయంలో విలేకర్ల చిట్ చాట్ లో వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మధిర రూరల్ సర్కిల్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆ రూరల్ పరిధిలోని చిలుకూరు సాయి పురం మాటూరు రామన్నపాలెం ప్రాంతాలలో ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందని సిఐ మధు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు యధాతథంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక వారి వారి ప్రాంతాల్లోని వారికి అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అక్రమ ఇసుక రవాణా నియంతరంలో ప్రజలు కూడా సహకరించాలని ఆయన సూచించారు.

## డిల్లీలో నానో అవగాహన సదస్సుకు హాజరైన ఆదర్శ రైతు దశరథ రామయ్య



**బోనకల్, సెప్టెంబరు 23, (ప్రజాజ్యోతి):** వ్యవసాయంలో డీఏపీ,యూరియా ఎరువులకు ప్రత్యమ్నాయంగా వస్తున్న నానో డీఏపీ,యూరియా,జింక్ తదితర ద్రవ పదార్థ ఎరువులపై ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చర్ సైన్స్ కాంప్లెక్స్ లో సెప్టెంబరు 22న ఉదయం 10 నుండి రాత్రి 8 వరకు దేశంలోని ప్రముఖ వ్యవసాయరంగ శాస్త్రవేత్తలు, సైంటిస్టులు, రైతులతో సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుండి ఇఫ్కో సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని కలకోటకు చెందిన ఆదర్శ రైతు దశరథ రామయ్యతో ఎఫ్ పీ సీ చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి,లు హాజరయ్యారు.ఈసందర్భంగా జరిగిన చర్చలో వారు మాట్లాడుతూ యూరియా, డీఏపీలకు ప్రత్యమ్నాయంగా నానో ఉత్పత్తులు రావడంతో ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. యూరియా కొరత వేళ నానో డీఏపీ, యూరియాతో సత్ఫలితాలు రావడం జరిగిందన్నారు. నానో డీఏపీ, యూరియా వినియోగంపై మెరుగైన పలితాల కోసం పరిశోధనలు చేయాలని, రైతులకు ఉచితంగా నానో ఎరువులను అందించాలని వారు కోరారు.

# మూడవ పట్టణ ప్రాంతంలో మెగా ఆయుర్వేద మెడికల్ క్యాంపు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఆయుర్వేద పితామహుడు ధన్వంత్రి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మూడవ పట్టణ ప్రాంతంలోని నయాబజార్ పాఠశాల నందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయుర్వేదం మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యాంపులో ముఖ్యఅతిథిగా డాక్టర్ కళావతి భాయ్ డి ఎం అండ్ హెచ్ ఓ,రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి ప్రమీల దేవి48వ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ముఖ్య అతిధులు ప్రారంభించారు.తదనంతరం డిఎం అండ్ హెచ్ ఓ కళావతి భాయ్ మాట్లాడుతూ ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి పుట్టినరోజు సందర్భంగా ఆయుర్వేద క్యాంపు నిర్వహిస్తూ దాన్లో భాగంగా ఈరోజు 3 టౌన్ ప్రాంతంలోనీ నయాబజార్ పాఠశాల నందు పది రోజులు ఆయుర్వేద క్యాంపు నిర్వహిస్తున్న అధికారులకు అభినందన తెలియజేస్తూ ప్రజలను ఉద్దేశించి ఆయుర్వేదం అనేది భారత ఉపఖండంలో చారిత్రక మూలాలను కలిగి ఉన్న ప్రత్యామ్నాయ వైద్య విధానమని ఆయుర్వేదం వైద్యం ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించడానికి సహకరిస్తుందని ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ప్రజలు సాంప్రదాయ వైద్య వ్యవస్థలపై ఆధారపడుతున్నారని కొనియాడుతూ ఈ వైద్యం ఎటువంటి దుష్పరిణామాలు లేని వైద్యం అని ప్రజలకు అందుబాటులో ఏర్పాటుచేసిన ఈ ఆయుర్వేద మెగా క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు మాట్లాడుతూ ఆయుర్వేదం అనేది భారతదేశానికి చెందిన వేల సంవత్సరాల నాటి సాంప్రదాయ వైద్య విధానమని ఇది శరీరం మనసు,ఆత్మ యొక్క సంపూర్ణ సమతుల్యం పై దృష్టి సారించి వ్యాధులను నివారిస్తుందని ఈ ఆయుర్వేదంలో యోగ, ఆహార మార్పులు, మసాజ్ థెరపీ వంటి వివిధ చికిత్స విధానాలు ఉన్నాయని మన జీవన విధాన మార్పులకు ఈ వైద్యం ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలు ఆయుర్వేద వైద్యం పై దృష్టి సారించి ఔషధ గుణాలు కలిగిన మూలికలతో అందించే ఈ ఆయుర్వేద వైద్య విధానాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ఈ మెగా క్యాంపులో బి బాబు నాయక్ డీపీఎండాక్టర్ కే ప ద్మావతి ఎం ఓ, డాక్టర్ పి దశరథ్ ఎం ఓ, ఆయుర్వేద సిబ్బంది పాల్గొన్నారు.

# తక్కెళ్ళపాడు జటాయువు యూత్ ఆధ్వర్యంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి న్యూస్:** ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో జటాయువు యూత్ ఆధ్వర్యంలో రెండో రోజు అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో పూజలు అందుకున్నారు శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు రెండవ రోజు పూజా కార్యక్రమంలో కర్నాటి రామకృష్ణారెడ్డి లక్ష్మీ దంపతుల చేతుల మీదగా నిర్వహించడం జరిగింది దసరా సందర్భంగా అమ్మవారిని దర్శించు కొనవలసిందిగా కోరుతూ . పూజ అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినాము అని తెలిపినారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి సెప్టెంబర్23(ప్రజా జ్యోతి ):** సింగరేణిలో మంగళవారం జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో ఐఎన్టియూసి ఫిట్ కార్యదర్శిలు రామారావు , బాలాజీ,నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ జన్మదిన వేడుకలను ఘనంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్మిక పక్షపాతి రజాక్ సింగరేణిలో ఒక సాధారణ ఉద్యోగిగా ఉద్యోగంలో చేరి, అంచలంచెలుగా ఎదిగి నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ సహాయ,సహకారాలతో కార్మిక సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్న నాయకుడు రజాక్ అని ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉండి సమస్య పరిష్కరిస్తాడని తెలియజేశారు. రజాక్ తన సేవలను సింగరేణి సంస్థలో ఉన్న కార్మికులకే కాకుండా ప్రజా క్షేత్రంలో ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన అన్నా అంటే నేను ఉన్న అని స్పందించే వ్యక్తి మహమ్మద్ రజాక్ అని సత్తుపల్లి సింగరేణి ఉద్యోగుల క్వార్టర్స్ లో కమ్యూనిటీ హాల్ , ఇండోర్ స్టేడియం,పోచమ్మ తల్లి దేవాలయం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు అని తెలియజేశారు. రజాక్ తమ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినటువంటి మహమ్మద్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కొత్తగూడెం మరియు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో చదువుకుంటున్నటువంటి పిల్లలకు పుస్తకాల పంపిణీ ఇతర సామాగ్రి సమకూర్చేవారని తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా రజాక్ ఎన్నో సామాజిక సేవలు చేసేవారని తెలియజేశారు. వారి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు ఇచ్చారని తెలియజేశారు. ఇంకా భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని,వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , సీతారామరాజు ,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి,సురేష్‌నాయకులు పొట్టి కిరణ్ , రామచందర్ ,మురళి , ఆవునూరి రాజేశ్వరరావు, డి.శ్రీనివాస్,ఎం.రాజశేఖర్, కోటేశ్వర్ ,నజీర్,అన్వర్, అజ్మత్,శ్రీనాథ్, అరుణ్, దేగల రాజు,ధనాల రాము, నరేష్,బావు రమేష్ ,అశోక్, డి.రమేష్, బాజీ,సాహెబ్ కరీముల్లా,రావుల చంద్రశేఖర్,శెట్టిపల్లి నవీన్, దొడ్డపల్లి రమేష్, ఈర్ల నగేష్, బండి రామకృష్ణ,మురళి, రెడ్డి,బషీర్,చారి, మోహన్లాల్ కోరి, అజయ్,సందీప్,గుండె రమేష్,లక్ష్మణరావ, సుభాని ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఖమ్మం డిసిసిబి మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి





**పాలేరు ఆర్సి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి:** ఖమ్మం డిసిసిబి మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ తల్లి భద్రమ్మ కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. నాటి నుంచి నేటి వరకు ఇంటూరి శేఖర్ యోగక్షేమాలు తెలుసుకుంటూ, వారికి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పిస్తూ, మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా , తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాసబోయిన వీరన్న , జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ జర్పల బాలాజీ నాయక్, మాజీ సర్పంచులు బానోత్ కిషన్ నాయక్, రాయబారపు స్వాతి–రమేష్,కొండ సత్యం,పడిశాల గోపి ఎస్సీ సెల్ గోపె రాము యూత్ ప్రెసిడెంట్ తంగేళ్ల బుచ్చిబాబు సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు, దాసరి బాలకృష్ణ, వడ్త్యా సైదులు, కొండపల్లి సతీష్, వెంకటేశ్వర స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ బొడ్డు నరేందర్ నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు కిరణ్ రెడ్డి ,బులికొండ వెంకన్న , వడ్త్యా రాజేష్, వడ్త్యా లాలు,గూగుల్ రామారావు, ఇంటూరి ఉమేష్,హరీష్,బానోతు రవి,నలగంటి నాగయ్య, దాసరి వెంకన్న,ప్రసాద్,వడ్త్యా జగిత్యా, దోమల కోటి, ఆడెపు వెంకటేష్,కుమార్కుట్ల వీరభద్రం ,బాలబోయిన వీరబాబు కొండ వెంకన్న, కొండం నాగయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో పారిశుద్ధ్య పనులు

- స్పందించిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు
- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బోనకల్, సెప్టెంబరు 23, (ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామం ఇందిరమ్మ కాలనీ నందు ఎన్ఎస్పి కాలువపై పూర్తిగా పిచ్చి మొక్కలు చెత్తాచెదారంతో కాలవ నీళ్లు రోడ్లపైకి ప్రవహిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు గత ఎన్నో రోజుల నుంచి తీవ్రంగా ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు సహకారంతో మంగళవారం కాలవపై పిచ్చి మొక్కలు చెత్తాచెదారం పూడికతీత పనులను చేపట్టారు, ఇండ్లలోకి,రోడ్లపైకి నీరు ప్రవహించకుండా చర్యలు చేపట్టడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్,బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు,బుంగ నరేష్,వేల్పుల సురేష్, కొమ్ము ప్రసాద్, పస్తం ముత్తిలింగం,వేల్పుల రామారావు, మొండితోక సురేష్, బేతపూడి చిరంజీవి,మండితోక జమలయ్య కాలనీవాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏర్రుపాలెం మండల అభివృద్ధి ప్రదాత భట్టి విక్రమార్క మార్కెట్ యార్డ్ చైర్మన్

- బండారు నరసింహారావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి ఎర్రుపాలెం:** మండలంలోని రెమిడిచెర్ల గ్రామం వద్ద ఇబ్రాహింపట్నం మేజర్ కెనాల్ 3.009 కి.మీ వద్ద దెబ్బతిన్న యుటి పునర్నిర్మాణానికి రూ.73.80 లక్షలు మరియు జమలాపురం గ్రామం వద్ద మైలవరం బ్రాంచ్ కెనాల్ 36.706 కి.మీ వద్ద యుటి మరమ్మతులు (శాశ్వత పునరుద్ధరణ) కోసం రూ.93.20 లక్షల రూపాయలు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారని ఈ నిధుల మంజూరుతో ఆయా గ్రామ ప్రజల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయని, రైతుల పంటల సాగుకు ఎంతో మేలు కలుగుతుందని బండారు గట్టి విశ్వాసం వ్యక్తం చేశారు.గ్రామాల అభివృద్ధి పట్ల చూపిస్తున్న శ్రద్ధకు ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క బండారు నరసింహారావు ప్రత్యేక ధన్యవాదములు.